BRILLIANT SERIES

# Effective English Grammar

**For Highschool and College Students**
**All Competitive Examinations**
**General Readers**



Nagavalli Siva, M.A., Eng.

# Effective English Grammar

**For Highschool and College Students**
**All Competitive Examinations**
**General Readers**



Nagavalli Siva

Effective English Grammar

## హాయ్ ఫ్రెండ్స్...

మీరు ఎంతో కాలంగా గ్రామర్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవడానికి ఒక మంచి పుస్తకం కోసం ఎదురు చూస్తున్నారు కదా! మీ కోరికను మీ అభిరుచికి తగినట్లుగా నెరవేర్చే అవకాశం నాకు అందించిన వి.జి.యస్ వారికి నా కృతజ్ఞతలు.

ఇంగ్లీష్ నేర్చుకోవాలని అనేకసార్లు ప్రయత్నించి విఫలమయ్యి విసుగుచెందిన మీకు ఇంగ్లీష్ నేర్చుకోవడం కష్టం కాదనీ, కేవలం మీ ఆసక్తికి మీ ప్రయత్నాన్ని జోడిస్తే అది సులభసాధ్యమని మీకు నేను తెలియజేస్తున్నాను. దీనికి మంచి ఉదాహరణ నేనే.

పశ్చిమగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, గుడ్డిగూడెం అనే మారుమూల గ్రామంలో ఒక సర్వసాధారణ నిరక్షరాస్య కుటుంబంలో పుట్టి పెరిగి, తూర్పు గోదావరి జిల్లాలోని గోకవరం వంటి పెద్దగా అభివృద్ధి చెందని గ్రామాల్లో సాధారణ స్కూల్స్ మరియు కాలేజీల్లో విద్యాభ్యాసం చేసిన నేను ఒక స్పోకెన్ ఇంగ్లీష్ రచయితగా అనేక పుస్తకాలు వ్రాయగలిగినపుడు మీరు కేవలం ఇంగ్లీష్ మాట్లాడడానికి ప్రయత్నించడం అనేది కష్టతరమైన విషయం కానేకాదు.

నేను ఈ పుస్తకాన్ని ఒక రచయితగా కాక ఒక లెర్నర్‌గా ఆలోచించి సరళమైన పదజాలంతో వ్రాయడం జరిగింది. గ్రామర్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవాలనే మీ లక్ష్య సాధనలో ఈ పుస్తకం మీకు ఎంతగానో సహకరిస్తుంది. కావున ఈ పుస్తకం చదివి మీకు ఎంతో అవశ్యకమైన ఇంగ్లీష్ గ్రామర్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్‌లను నేర్చుకోగలరని ఆశిస్తూ.....

మీ శివ....

₹ 126/-


**V.G.S. BOOK LINKS**

# 5-6-59/3, Second Floor, Tammina Krishna Street, Behind Sairam Theatre, VIJAYAWADA - 520 009. Ph : 2512222, 2510202. Fax : 0866-2515555.

# 3-1-399, Nimboliadda, Kachiguda, HYDERABAD - 500 027. Ph : 040-24650717.

email : vgsbooklinks@gmail.com

# ముందుమాట

## డియర్ రీడర్స్,

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఉద్యోగ సాధనలో ప్రముఖ పాత్ర వహిస్తున్నది **'English Grammar'.** అందువలన ప్రతి వ్యక్తికి తన మాతృభాషతో పాటుగా ఇంగ్లీషు భాషను నేర్చుకోవడం తప్పనిసరిగా మారింది. కాని అతి కొద్దిమంది మాత్రమే ఇంగ్లీషు భాషను నేర్చుకోవడంలోను, దానిపై పట్టు సాధించడంలోను సఫలీకృతం కాగలుగుతున్నారు. దీనికి కారణం చాలామంది **Grammar** తెలుసుకోకుండా **'Spoken English'** ను నేర్చుకోవడానికి ప్రయత్నించడమే.

భాష ఏదైనప్పటికీ దానిని ***Grammar (వ్యాకరణం), Vocabulary (పదజాలం), Pronunciation (ఉచ్చారణ)*** అని మూడు భాగాలుగా విభజించవచ్చు. ఈ భాగాలలో Vocabulary అనేది ఒక పదానికి అర్థాన్ని తెలుపగా Pronunciation అనేది దానికి గల ఉచ్చారణ (పలికే విధానం) ను తెలుపుతుంది. Vocabulary ని డిక్షనరీ సహాయంతోను, Pronunciation ను ఇంగ్లీషు భాషను వినడం ద్వారాను, అనుభవం వల్లనూ నేర్చుకోగలము. కానీ Grammar కొంచెం శ్రమించి నేర్చుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ పుస్తకం కేవలం 'Grammar'నే కాకుండా Grammar సహితమైన 'Spoken English' కూడా నేర్చుకోవడానికి ఎంతగానో ఉపకరిస్తుంది. ఈ రెండింటినీ సులభతరమైన విధానంలో నేర్చుకోవడానికి ఒక మంచి పుస్తకం కోసం ఎదురుచూస్తున్నవారి అభిలాషను నెరవేర్చే అవకాశాన్ని అందించినందుకు **వి.జి.యస్. పబ్లిషర్స్** వారికి నా కృతజ్ఞతలు.

ఈ పుస్తకంలోని అన్ని Topics సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యే రీతిలో వ్రాయబడినవి. ప్రతి Topic ను వివరణాత్మకంగా అందించడం జరిగింది. ఆయా Topics ముందుగా అర్థమయ్యేంత వరకు చదివి నేర్చుకొని తర్వాత వాటిని రకరకాల వాక్యాలలో apply చేస్తూ ప్రాక్టీసు చేస్తే ఆంగ్ల భాషపై అద్భుతమైన పరిజ్ఞానం కలుగుతుంది.

విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, ఇంగ్లీషు భాష నేర్చుకొనువారికి అందరికీ ఉపయుక్తంగా ఉండే విధంగా వ్రాయబడిన ఈ పుస్తకాన్ని మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దడానికి తగిన సలహాలు, సూచనలు అందిస్తారని ఆశిస్తూ...

మీ
**రచయిత**

# INDEX


1. ***Alphabet*** — ***1 – 5***

✦ Capital letters ✦ Small letters ✦ Usage of capital letters

✦ Classification of Alphabet ✦ Vowels and consonants and usage

✦ Syllable and its kinds

2. ***Word*** — ***6 – 17***

✦ Types of words ✦ Formation of compound words

✦ Prefixes and suffixes ✦ Types of words according to syllables

✦ Silent letters in words

3. ***Phrase*** — ***18 – 20***

✦ Kinds of phrase ✦ Adjective phrase ✦ Adverb phrase ✦ Noun phrase

4. ***Clause*** — ***21 – 24***

✦ Kinds of clause ✦ Main clause ✦ Subordinate clause and its kinds

✦ Noun clause ✦ Adjective clause ✦ Adverb clause

5. ***Sentence*** — ***25 – 41***

✦ Parts of sentence ✦ Predicate ✦ Kinds of verb

✦ Kinds of subject ✦ Kinds of object ✦ Kinds of complement

✦ Structure of sentence ✦ Kinds of sentence (Three classifications)

6. ***Punctuation Marks*** — ***42 – 46***

✦ Kinds of punctuation marks ✦ Usage of punctuation marks

7. ***Parts of Speech*** — ***47 – 53***

✦ Noun ✦ Pronoun ✦ Adjective ✦ Verb

✦ Adverb ✦ Preposition ✦ Conjunction ✦ Interjection

8. ***Noun*** — ***54 – 74***

✦ Kinds of noun ✦ Gender of noun ✦ Number of noun ✦ The noun - case

**9. *Pronoun*** — ***75 – 95***

✦ Kinds of pronoun ✦ Gender of pronoun ✦ Number of pronoun
✦ Persons of pronoun ✦ The pronoun - case

**10. *Adjective*** — ***96 – 113***

✦ Kinds of Adjective ✦ Formation of Adjectives
✦ Adjective - Degrees of comparison

**11. *Verb*** — ***114 – 134***

✦ Forms of verb ✦ Kinds of verb ✦ Kinds of main verb
✦ Kinds of Auxiliary verb ✦ Main verb and its forms
✦ Kinds of verb (According to conjugation)
✦ Auxiliary verb and its forms ✦ Participle and Gerund ✦ Moods of verb

**12. *Adverb*** — ***135 – 142***

✦ Kinds of Adverb

**13. *Preposition*** — ***143 – 170***

✦ Kinds of preposition ✦ Usage of prepositions
✦ Prepositions often confused

**14. *Conjunction*** — ***171 – 178***

✦ Kinds of conjunction ✦ Usage of conjunctions

**15. *Interjection*** — ***179 – 181***

✦ Usage of Interjection

**16. *Articles*** — ***182 – 188***

✦ Articles in English ✦ Kinds of Articles ✦ Usage of Articles
✦ Omission of Article

**17. *Tense*** — ***189 – 231***

✦ Kinds of tense ✦ Kinds of present tense
✦ Kinds of past tense ✦ Kinds of future tense
✦ Usages and structures of tenses ✦ Combination of tenses
✦ Conditional tenses
✦ Negative sentences of Assertive sentences
✦ Interrogative sentences on tenses
✦ Negative sentences of Interrogative sentences

**18. *Imperative Sentence*** **232 – 239**

✦ Kinds of orders ✦ Kinds of requests ✦ Negative sentences of imperative sentences

**19. *Auxiliary Verbs*** **240 – 276**

✦ Kinds of Auxiliaries ✦ Usage of Auxiliaries

✦ Negative sentences on Auxiliaries ✦ Interrogative sentences on Auxiliaries

✦ Negative sentences of Interrogative sentences on Auxiliaries

**20. *Voice*** **277 – 310**

✦ Kinds of voice ✦ Voice on tenses ✦ Voice on Auxiliaries

✦ Voice on imperative sentences

✦ Change of pronouns from Active voice to passive voice

✦ Usage of passive voice

**21. *Speech*** **311 – 325**

✦ Kinds of speech ✦ Rules of changing speech

✦ Speech on Assertive sentences ✦ Speech on Interrogative sentences

✦ Speech on Imperative sentences ✦ Speech on passive voice sentences

**22. *Question Tag*** **326 – 341**

✦ Rules of writing Question tag ✦ Question tag on tenses

✦ Question tag on Auxiliaries

**23. *Degrees of Comparison*** **342 – 356**

✦ Degrees of Adjective ✦ Changing of degrees; five models

✦ Three forms of Adjectives ✦ Formation of three forms of Adjectives

**24. *Simple, Complex and Compound Sentences*** **357 – 367**

✦ Simple sentence ✦ Complex sentence ✦ Compound sentence

✦ Transformation of sentences

**25. *Letter - Writing*** **368 – 376**

✦ Kinds of letters ✦ Parts of letters and structures of letters

✦ Sample letters

# 1. Alphabet (అక్షరమాల)

**నిర్వచనం :** ఆంగ్ల అక్షరమాలను అనగా ఇంగ్లీషు అక్షరాలను 'Alphabet' అంటారు.

**Definition :** The total letters of English Language are called as 'Alphabet'.

**గమనిక :** ఇంగ్లీషు అక్షరాలన్నింటినీ కలిపి 'Alphabet' అని అంటారు. మరియు ఏ ఒక్క అక్షరాన్నైనా సరే 'Alphabet' అనే అంటారు. అక్షరాలు ఎక్కువ ఉన్నప్పుడు 'Alphabets' అని అనకూడదు. ఒకటైనా, రెండైనా ఎన్నైనా సరే వాటిని 'Alphabet' అని మాత్రమే పిలవాలి.

ఇంగ్లీషులోని అక్షరాలు అనగా Alphabet మొత్తం 26.

**అవి :**

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| A | B | C | D | E | F | G | H | I | J | K | L | M | N | O | P |
| Q | R | S | T | U | V | W | X | Y | Z | | | | | | |

వీటిని **Capital Letters** (పెద్ద అక్షరాలు) అని అంటారు.

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| a | b | c | d | e | f | g | h | i | j | k | l | m | n | o | p |
| q | r | s | t | u | v | w | x | y | z | | | | | | |

వీటిని **Small letters** (చిన్న అక్షరాలు) అని అంటారు. ఈ Capital మరియు Small letters యొక్క ఉపయోగంలో కొన్ని మార్పులున్నాయి. వీటిని ఎక్కడెక్కడ ఉపయోగించాలో తెలుపడానికి కొన్ని నియమాలు ఉన్నాయి.

## * Usage of Capital Letters

**నియమాలు :**

* ఏదైనా వాక్యం వ్రాయడం మొదలుపెట్టినపుడు మొదటి పదంలోని మొదటి అక్షరానికి Capital letter ని ఉపయోగించాలి.

**ఉదాహరణ :**

They wrote books. (వారు పుస్తకాలు వ్రాశారు.)

**వివరణ :** పై వాక్యంలో మొదటి పదం - They (వారు)

'They' అనే పదం యొక్క మొదటి అక్షరం - 'T'

ఈ వాక్యంలో ఈ మొదటి అక్షరమైన 'T' ని 'Capital letter' ని ఉపయోగించడం జరిగింది.

* ఒక వాక్యాన్ని ముగించినపుడు ఆ వాక్యం చివరన full stop (.) ను పెడతారు. దీని తరువాత అనగా వాక్యం పూర్తయిన తరువాత మరొక వాక్యం వ్రాయడానికి ఆరంభించినపుడు ఆ వాక్యం మొదటి పదం యొక్క మొదటి అక్షరాన్ని కూడా 'Capital letter' నే ఉపయోగించాలి.

అనగా full stop (.) తరువాత ఎల్లప్పుడూ 'Capital letter' నే ఉపయోగించాలి.

**ఉదాహరణ :**

Ravi is a good boy. He studies well.
(రవి ఒక మంచి బాలుడు. అతడు బాగా చదువుతాడు.)

**వివరణ :** పై వాక్యములను పరిశీలించినట్లయితే మొదటి వాక్యం 'boy' అనే పదంలోని 'y' అనే అక్షరంతో ముగిసింది. అందువలన 'y' తరువాత full stop (.) ను ఉంచాము. దీని తరువాత రెండవ వాక్యాన్ని మొదలుపెట్టాము. ఈ వాక్యంలోని మొదటి పదం అయిన 'He' లోని మొదటి అక్షరం అయిన 'H' ను full stop (.) తరువాత మొదలైనందున 'Capital letter' గా ఉపయోగించడం జరిగింది.

* ఖచ్చితమైన పేరును తెలియజేయాల్సి వచ్చినపుడు అనగా మనుషుల పేర్లను, దేశాల పేర్లను, నగరాల పేర్లను, నదుల పేర్లను, గ్రంథాల పేర్లను మరియు వారాల పేర్లను వంటివాటిని వ్రాసేటపుడు వాటి వాటి పేర్ల ముందు అనగా పేరులోని మొదటి అక్షరాన్ని 'Capital Letter' ని ఉపయోగించాలి.

**ఉదాహరణ :**

1. Rajesh plays keyboard well. (Rajesh → మనిషి పేరు)
   (రాజేష్ కీబోర్డు బాగా వాయిస్తాడు.)
2. She went to America. (America → దేశం పేరు)
   (ఆమె అమెరికా వెళ్లింది.)
3. Prakash visited Agra. (Agra → నగరం పేరు)
   (ప్రకాష్ ఆగ్రాని దర్శించాడు.)
4. The Ganges is a long river. (Ganges → నది పేరు)
   (గంగానది ఒక పొడవైన నది.)
5. The Gita is a sacred book of Hindu religion. (Gita → గ్రంథం పేరు, Hindu → మతం పేరు)
   (భగవద్గీత హిందూమతానికి పవిత్ర గ్రంథం.)
6. Swapna came here on Thursday. (Thursday → వారం పేరు)
   (స్వప్న గురువారం నాడు ఇక్కడికి వచ్చింది.)

**వివరణ :** ఈ ఆరు వాక్యాలలోనూ ఆయా పేర్లలోని మొదటి అక్షరాలను 'Capital letters' ఉపయోగించడం జరిగింది.

**గమనిక :** ఈ నియమంలో చెప్పబడిన పేర్లను వాక్యానికి ఏ భాగంలో వ్రాసినా సరే ఆ పేరును తెలియజేసే పదంలోని మొదటి అక్షరాన్ని 'Capital letter' ని ఉపయోగించాలి.

* ఒక వ్యక్తి మాట్లాడుతున్నప్పుడు అతని గురించి చెప్పుకోవడానికి అనగా 'నేను' అని చెప్పే సందర్భంలో 'I' ని ఉపయోగిస్తారు. ఈ 'I' వాక్యంలో ఎక్కడ వ్రాయాల్సి వచ్చినా సరే 'Capital letter' గానే వ్రాయాలి.

**ఉదాహరణ :**

I will come tomorrow.
(నేను రేపు వస్తాను.)

**వివరణ :** ఈ వాక్యంలో ఈ వాక్యాన్ని చెప్పిన వ్యక్తి తాను ఆ మరుసటి రోజున వస్తాడని చెప్పడానికి అతనే మాట్లాడుతున్నందున 'I' అనేదానిని 'నేను' అని చెప్పుకోవడానికి ఉపయోగించాడు. కావున దీనిని 'Capital letter' ని ఉపయోగించాము.

**గమనిక :** 'నేను' అనే సందర్భంలో 'I' ని Capital letter గా వాడాలి. పదాలలో అనగా King (రాజు) వంటి వాటిలో 'I' ని Capital letter' గా వ్రాయరాదు.

* కొన్ని సంస్థలు వంటి వాటి పేర్లను సంక్షిప్తంగా పిలుస్తారు. ఇటువంటి వాటిని 'Abbreviations' అని అంటారు. ఇట్టి వాటిలో ఉపయోగించే అన్ని అక్షరాలనూ 'Capital letters' నే ఉపయోగించాలి.

**ఉదాహరణ :**

1. A.P.S.R.T.C (Andhra Pradesh State Road Transport Corporation)
2. I.P.S (Indian Police Service.)
3. M.B.B.S. (Bachelor of Medicine and Bachelor of Science)
4. I.A.S (Indian Administrative Service)
5. B.Sc (Bachelor of Science.

**వివరణ :** ఇక్కడ ఇవ్వబడిన ఉదాహరణలలో ఆయా పేర్ల యొక్క సంక్షిప్త రూపాలకు అన్ని అక్షరాల్నీ 'Capital letters' నే ఉపయోగించడం జరిగింది. B.Sc. లో మాత్రం 'Sc' అనే రెండక్షరాలూ కూడా 'Science' అనే ఒకే పదాన్ని సూచిస్తున్నందున 'Sc' లోని 'S' ని మాత్రమే 'Capital letter' వ్రాసి 'c' ని 'small letter' వ్రాయడమైంది.

**గమనిక :** B.Sc., M.Sc మరియు B.Ed వంటి కొన్ని abbreviations లో రెండేసి అక్షరాలు ఒకే పదాన్ని సూచిస్తాయి. ఇటువంటి వాటిలో రెండవ అక్షరాన్ని 'Small letter' నే వ్రాయాలి. B.Sc మరియు M.Sc లలో 'Sc' అనగా science' అని అర్థం. మరియు B.Ed లో 'Ed' అనగా 'education' అని అర్థం. ఇవి ఒకే పదాన్ని సూచిస్తున్నందున మొదటి దానిని 'Capital letter' గానూ, రెండవదానిని 'Small letter' గానూ వ్రాయడం జరుగుతుంది.

✻ దేవుడిని తెలియజేస్తూ ఉపయోగించే ప్రతీ పదంలోనూ మొదటి అక్షరాన్ని 'Capital letter' గానే వ్రాయాలి.

**ఉదాహరణ :**

1. The Lord saves you.
   (దేవుడు నిన్ను రక్షించును.)
2. God is great. We are His children.
   (దేవుడు గొప్పవాడు. మనము ఆయన బిడ్డలం.)
3. Our Father is always behind us.
   (మన తండ్రి ఎల్లప్పుడూ మన వెనుకనే ఉంటాడు.)
4. Eswara is graceful. We have to praise Him.
   (ఈశ్వరుడు దయగలవాడు. మనం ఆయన్ని స్తుతించాలి.)

**వివరణ :** పై వాక్యాలను గమనించినట్లయితే మొదటి వాక్యంలో 'Lord' అనగా దేవుడని అర్థం కావున 'Lord' లోని మొదటి అక్షరమైన 'L' ను 'Capital letter' గా వ్రాశాము. రెండవ వాక్యంలో 'God' అనగా దేవుడనీ, 'His' అనగా 'దేవుని యొక్క' అనీ అర్థం. ఈ రెండు పదాలూ కూడా దేవున్నే సూచించడం వలన 'God' లోని 'G' నీ, 'His' లోని 'H' నీ 'Capital letters' గా వ్రాశాము. మూడవ వాక్యంలో 'father' అనగా దేవుడిని సూచిస్తుంది. అందువల్ల దీనిలోని మొదటి అక్షరమైన 'f' ని 'Capital letter' గా వ్రాశాము. చివరి వాక్యంలో 'Him' అనగా 'అతనిని' అని అర్థం. వాక్యం ప్రకారం 'అతనిని' అంటే 'ఈశ్వరుని' అని అర్థం. అనగా 'him' అనే పదం దేవున్ని సూచిస్తుంది. కావున 'him' లోని మొదటి అక్షరమైన 'H' ని 'Capital letter' గా వ్రాయడం జరిగింది.

ఇంగ్లీషు భాషలోని పద్యాలలోని ప్రతీ వరుసలోని మొదటి అక్షరాన్నీ కూడా 'Capital letter' నే వ్రాయాలి.

**ఉదాహరణ :**

Cats and dogs are animals dear
Cocks and crows are birds so near
Cows and goats are useful here
Rats and mice are small to fear

**వివరణ :** ఈ పద్యం (Rhyme) లో ప్రతీ వరుసలోని మొదటి అక్షరాన్నీ అనగా 'C', 'C', 'C' మరియు 'R' లను Capital letters ను ఉపయోగించడం జరిగింది.

## ✻ *Classification of Alphabet* (ఇంగ్లీషు అక్షరాల వర్గీకరణ)

'Alphabet' ను రెండు వర్గాలుగా వర్గీకరించారు. **అవి :**

1. Vowels (అచ్చులు)  2. Consonants (హల్లులు)

✳ ***Vowels*** : 'Alphabet' మొత్తం 26. వీటిలో నుంచి '5' alphabet ను ప్రత్యేకించి వాటికి 'Vowels' అని పేరుపెట్టారు. **అవి :** A, E, I, O, U.

✳ ***Consonants*** : 'Alphabet' మొత్తంలోంచి 'Vowels' అయిన A, E, I, O, U లను తీసివేయగా మిగిలిన '21' అక్షరాలనూ 'Consonants' అంటారు.

**అవి :**

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| B, | C, | D, | F, | G, | H, | J, | K, | L, | M, | N |
| P, | Q, | R, | S, | T, | V, | W, | X, | Y, | Z | |

✳ ***Usage of Vowles & Consonants :*** ఏ భాషలోనైనా అచ్చులు, హల్లులను విభజించడం జరుగుతుంది. పదాలను అచ్చుల మరియు హల్లుల కలయికతో ఏర్పరుస్తారు. సాధారణంగా ఏ భాషలో కూడా అచ్చులు లేకుండా కేవలం హల్లులతో పదాన్ని ఏర్పరచలేము. కానీ ఇంగ్లీషులో మాత్రం కేవలం హల్లులతోనే కొన్ని పదాలను ఏర్పరచవచ్చు. కానీ వాటిలో కూడా అచ్చు శబ్దం దాగి ఉంటుంది. కానీ అచ్చులైన A, E, I, O, U లలో ఏదీ కూడా కన్పించదు.

**ఉదాహరణ :**

Sky (ఆకాశం), Fly (ఎగరడం), Cry (అరవడం) etc.

ఈ పదాలను గమనిస్తే అన్నింటిలోనూ "ఐ" అనే తెలుగు అచ్చు శబ్దం దాగి ఉంది. మొత్తం మీద ఈ Vowles మరియు Consonants ని 'Words' ని ఏర్పరచడానికి ఉపయోగిస్తారు.

## ✳ *Syllable* (మాత్ర)

'Syllable' అనగా ఒక పదంలోని 'అచ్చు శబ్దం' అని అర్థం. Syllable అనేది నాలుగు రకాలుగా ఉంటుంది. అనగా Syllables ఆధారంగా పదాలను నాలుగు రకాలుగా విభజించవచ్చు. అవి :

1. Monosyllabic words 2. Disyllabic words 3. Trisyllabic words 4. Polysyllabic words

***1. Monosyllabic word :*** ఒక పదంలోని ఒకే ఒక్క అచ్చు శబ్దం ఉంటే దానిని 'monosyllabic word' అంటారు.

**ఉదాహరణ :**

1. Fan (ఫేన్ → ఏ) → (గాలిపంకా)
2. One (వన్ → అ) → (ఒకటి)
3. Kite (కైట్ → ఐ) → (గాలిపటం)
4. Roof (రూఫ్ → ఊ) → (పైకప్పు)
5. Large (లార్జ్ → ఆ) → (పెద్ద) etc.

**వివరణ :** పై ఉదాహరణలను గమనించినయెడల అన్నింటిలోనూ, ఒక్కొక్కటి చొప్పున వేరువేరు 'Vowel sounds' ఉన్నాయి. ప్రతి పదంలోనూ ఒక్కటి చొప్పున vowel sounds ఉన్నాయి. కావున వీటిని 'monosyllabic words' అని అంటారు.

***2. Disyllabic word :*** ఒక పదంలో 'Syllable' రెండుసార్లు పలికితే అనగా అచ్చు శబ్దం రెండుసార్లు ఉచ్చరించబడితే దానిని 'Di-syllabic word' అని అంటారు.

**ఉదాహరణ :**

1. Seven (సె వెన్ → ఎ, ఎ) → (ఏడు)
2. Order (ఆర్డర్ → ఆ, అ) → (ఆజ్ఞ)
3. Table (టేబుల్ → ఏ, ఉ) → (బల్ల)
4. Voice (వా యిస్ → ఆ, ఇ) → (స్వరము)
5. Scooter (స్కూటర్ → ఊ, అ) → (స్కూటరు) etc.

**వివరణ :** పై ఉదాహరణలలో ఒక పదంలో రెండు 'Vowel sounds' ఉన్నాయి ఈ విధంగా ప్రతి పదంలోనూ ఉన్నాయి. కావున ఈ పదాలను 'Disyllabic words' అని అంటారు.

**3. *Trisyllabic word :*** ఒక పదంలో 'Vowel sounds' మూడుసార్లు ఉంటే అనగా మూడుసార్లు ఉచ్చరింపబడితే దానిని 'trisyllabic word' అని అంటారు.

**ఉదాహరణ :**

1. Chemistry (కెమిస్ట్రీ → ఎ, ఇ, ఈ) → రసాయనికశాస్త్రం
2. Consonant (కోన్సనన్ట్ → ఓ, అ, అ) → హల్లు
3. Alphabet (యాల్ఫబెట్ → యా, అ, అ) → ఇంగ్లీషు అక్షరం
4. Division (డివిజన్ → ఇ, ఇ, అ) → భాగహారం
5. Capital (కాపిటల్ → ఆ, ఇ, అ) → రాజధాని

**వివరణ :** పై ఉదాహరణలలో ప్రతి పదంలోనూ మూడేసి syllables ఉన్నాయి. అనగా అచ్చు శబ్దం ప్రతి పదంలోనూ మూడుసార్లు పలుకబడుతుంది. కావున వీటిని 'trisyllabic words' అని అంటారు.

**4. *Polysyllabic word :*** ఒక పదంలో syllables నాలుగు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే అనగా అచ్చు శబ్దం నాలుగుసార్లు లేదా అంతకంటే ఎక్కువసార్లు పలుకబడితే దానిని 'Polysyllabic word' అని అంటారు.

**ఉదాహరణ :**

1. Communication (కమ్యునికేషన్ → అ, ఉ, ఇ, ఏ, అ) → (సమాచారం)
2. Necessary (నెససరీ → ఎ, అ, అ, ఈ) → (ఆవశ్యకమైన)
3. Competition (కాంపిటిషన్ → ఆ, ఇ, ఇ, అ) → (పోటీ)
4. Transformation (ట్రాన్స్ఫర్మేషన్ → ఆ, అ, ఏ, అ) → (మార్పు)
5. Philosophy (ఫిలాసఫీ → ఇ, ఆ, అ, ఈ) → (వేదాంతం)

**వివరణ :** పై ఉదాహరణలలో మొదటి పదంలో ఐదు, రెండు, మూడు, నాలుగు మరియు ఐదవ పదాలలో ఒక్కొక్కదానిలోనూ నాలుగేసి syllables ఉన్నాయి. అన్నింటిలోనూ కూడా నాలుగు లేదా అంతకంటే ఎక్కువసార్లు అచ్చు శబ్దం పలకబడుతున్నందున వీటిని 'Polysyllabic words' అని అంటారు.

**గమనిక :** 'Syllable' అనేది కేవలం పదంలో పలుకబడే అచ్చు శబ్దం మీద మాత్రమే ఆధారపడుతుంది. అంతేకాని పదంలో ఉండే అచ్చుల సంఖ్యపై కాదు. ఎట్లనగా 'Sky' అనే పదంలో vowel లేదు. కానీ దీనిలో 'ఐ' అనే అచ్చుశబ్దం (Vowel sound) ఉన్నందున ఇది 'monosyllabic word' అవుతుంది. అదేవిధంగా 'Read' అనే పదంలో vowels (e, a) రెండు ఉన్నాయి. కానీ vowel sound (ఈ) ఒక్కటే ఉంది. కాబట్టి ఇది కూడా 'monosyllabic word' అవుతుంది. కాబట్టి ఈ 'syllable' అనేది కేవలం అచ్చు శబ్దం (vowel sound) కు మాత్రమే సంబంధించినది. ఇది పదంలోని vowels లేదా consonants మీద ఆధారపడదని మనం గమనించాలి.

# 2. Word (పదం)

**నిర్వచనం :** ఒక నిర్దిష్టమైన అర్థమును కలిగి ఉండి, ఉచ్చరించడానికి (పలకడానికి) వీలయే letters (అక్షరాలు) యొక్క అమరికను 'Word' (పదం) అని అంటారు.

**Definition :** The arrangement of letters which has proper meaning and is to be pronounced is called a 'Word'.

**ఉదాహరణ :**

1. letter (అక్షరం) (లెటర్)
2. word (పదం) (వర్డ్)
3. sentence (వాక్యం) (సెంటెన్స్)
4. pen (కలము) (పెన్)
5. paper (కాగితం) (పేపర్) etc.

**వివరణ :** పై ఉదాహరణలన్నింటిలోనూ కొన్ని letters ని ఒక పద్ధతిలో అమర్చారు. ఈ అమరికకు ఒక నిర్దిష్ట అర్థం మరియు ఉచ్చారణ ఉన్నాయి. కావున వీటిని 'words' అని అంటారు.

**గమనిక :** కేవలం అక్షరాల కలయిక 'word' అవదు. అనగా abbreviations అన్నీ కూడా కేవలం నిర్మాణాన్నే కల్గి ఉంటాయి. వీటికి ఉచ్చారణ ఉండదు. కావున ఇవి 'words' కావు. అదేవిధంగా కేవలం ఉచ్చారణ మాత్రమే కలిగిన అక్షరాల అమరిక కూడా 'word' కాదు. దానికి ఒక ప్రత్యేక అర్థం ఉన్నప్పుడే అది 'word' అవుతుంది.

## ⁕ Types of words : (According to Formation)

ఇంగ్లీషులోని words ని అవి ఏర్పడే విధానాన్ని అనుసరించి మూడు రకాలుగా విభజించవచ్చు. అవి :

1. Simple words (or) Primary words (సాధారణ లేదా ప్రాథమిక పదాలు)
2. Compound words (మిశ్రమ పదాలు)
3. Derivative words (ఉత్పన్న పదాలు)

***1. Simple words :*** English లో వేరొక పదం మీద ఆధారపడకుండా స్వతంత్రంగా ఉండే పదాలను 'Simple words' అని అంటారు. వీటిని ఆధారంగా చేసుకొని కొన్ని పదాలు ఏర్పడతాయి. కావున వీటిని మూలపదాలుగా పేర్కొంటారు.

**ఉదాహరణ :**

| | |
|---|---|
| 1. son (కొడుకు) | 2. daughter (కూతురు) |
| 3. sun (సూర్యుడు) | 4. moon (చంద్రుడు) |
| 5. father (తండ్రి) | 6. mother (తల్లి) |
| 7. light (వెలుగు) | 8. man (మనిషి) |
| 9. wife (భార్య) | 10. house (ఇల్లు) etc. |

**వివరణ :** పైన ఇవ్వబడిన ఉదాహరణ పదాలన్నీ వాటికవే స్వతంత్రంగా కేవలం letters యొక్క సహాయంతో ఏర్పడినవి. కావున ఇవి 'Simple words' అవుతాయి.

**2. *Compound words :*** రెండు లేదా మూడు పదాల కలయిక వలన ఏర్పడిన పదాలను 'Compound words' అని అంటారు. ఇవి రెండు లేదా మూడు simple words ని అర్థవంతంగా అమర్చడం వలన ఏర్పడతాయి. ఈ అమరికకు కూడా నిర్మాణం, అర్థం మరియు ఉచ్చారణ ఉంటాయి.

**ఉదాహరణ :**

| | |
|---|---|
| 1. sunrays (సూర్యకిరణాలు) (sun, rays) | 2. moon-light (వెన్నెల) (moon, light) |
| 3. mother-in-law (అత్తగారు) (mother, in, law) | 4. man-servant (పనివాడు) (man, servant) |
| 5. white house (తెల్లని ఇల్లు) (white, house) | 6. beautiful face (అందమైన ముఖము) (beautiful, face) |
| 7. nobleman (గొప్ప వ్యక్తి) (noble, man) | 8. redroom (ఎర్రనిగది) (red, room) |
| 9. homework (ఇంటిపని) (home, work) | 10. bedroom (పడకగది) (bed, room) etc. |

**వివరణ :** పైన ఇచ్చిన ఉదాహరణలలోని పదాలన్నీ స్వతంత్రమైనవి కావు. ఇవన్నీ కూడా రెండేసి స్వతంత్ర పదాలతో ఏర్పడినవి. Mother-in-law అనేది మూడు పదాలతో ఏర్పడినది. ఇటువంటి వాటిని 'Compound words' అని అంటారు. ఈ పదాలలోని విడివిడి స్వతంత్ర పదాలకు ఉన్న విడివిడి అర్థాలకూ వాటి ద్వారా ఏర్పడిన 'Compound-word' యొక్క అర్థానికీ సంబంధం ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు.

## ✻ *Formation of compound words*

ఈ Compound words ని మూడు రకాలుగా ఏర్పరచవచ్చు. అవి :

1. Noun కు మరొక Noun ను చేర్చడం ద్వారా
2. Noun కు Adjective ను చేర్చడం ద్వారా
3. Verb కు Noun ను చేర్చడం ద్వారా

**గమనిక :** 'Noun' అనగా పేరును గురించి తెలియజేసే పదం. 'Verb' అనగా పనిని గురించి తెలియజేసే పదం. 'Adjective' అనగా గుణాన్ని గురించి తెలియజేసే పదం. వీటి మరింత వివరణ 'Parts of Speech' లో క్షుణ్ణంగా గమనించవచ్చు.

**1. Noun కు Noun చేర్చడం :** ఒక Noun కి ఏదేని వేరొక Noun ను కలిపి వ్రాయడం ద్వారా కొన్ని 'Compound words' ఏర్పడతాయి. వీటికి ఒక నిర్దిష్ట అర్థం మరియు ఉచ్చారణ ఉంటాయి.

**ఉదాహరణ :**

| | | | |
|---|---|---|---|
| 1. | class + work | = | classwork (తరగతి పని) |
| 2. | house + wife | = | housewife (ఇల్లాలు) |
| 3. | ring + leader | = | ringleader (సూత్రధారి) |
| 4. | ring + worm | = | ringworm (తామరవ్యాధి) |
| 5. | male + servant | = | male-servant (మగపనివాడు) |
| 6. | tiffin + box | = | tiffin box (టిఫిన్ పెట్టె) |
| 7. | bus + driver | = | bus driver (బస్సుడ్రైవరు) |
| 8. | key + chain | = | keychain (తాళముల గొలుసు) |
| 9. | match + box | = | matchbox (అగ్గిపెట్టె) |
| 10. | mobile + stand | = | mobile stand (ఫోన్ యొక్క స్టాండు) |

**వివరణ :** ఈ అన్ని words కూడా రెండేసి words యొక్క కలయికతో ఏర్పడినవి. ఈ రెండు మూలపదాలూ కూడా Noun లే. ఈ విధంగా రెండు noun ల కలయికతో 'words' ఏర్పడతాయి. వీటిని 'Compound words' అని అంటారు.

**2. Adjective ను Noun ను కలపడం :** ఒక Adjective ను మరియు Noun ను కలపడం ద్వారా కొన్ని 'Compound words' ఏర్పడతాయి. వీటికి కూడా అర్థం మరియు పలికే విధానం ఉంటాయి.

**ఉదాహరణ :**

| | | | |
|---|---|---|---|
| 1. | black + board | = | blackboard (నల్లబల్ల) |
| 2. | drawing + book | = | drawing book (బొమ్మలువేసే పుస్తకం) |
| 3. | dark + room | = | dark room (నల్లని గది) |
| 4. | blue + pen | = | blue pen (నీలం పెన్ను) |
| 5. | honest + person | = | honest person (నిజాయితీపరుడు) |
| 6. | short + hand | = | shorthand (సంక్షిప్త లిపి) |
| 7. | grave + stone | = | gravestone (సమాధిశిల) |
| 8. | weak + person | = | weak person (బలహీన వ్యక్తి) |
| 9. | sweet + words | = | sweet words (తీపి మాటలు) |
| 10. | pure + water | = | pure water (స్వచ్ఛమైన నీరు) |

**వివరణ :** పై words అన్నీ కూడా ఒక adjective మరియు ఒక noun లను కలపడం ద్వారా ఏర్పడినవే. ఇవి అన్నీ కూడా compound words అవుతాయి. ఈ compound words కి కూడా ఒక నిర్దిష్ట అర్థం, ఉచ్చారణ ఉంటాయి.

**3. Verb ను, Noun ను కలపడం :** ఒక Verb ను ఒక Noun తో కలపడం ద్వారా కూడా 'Compound words' ఏర్పడతాయి. ఇవి కూడా ఉచ్చారణను మరియు అర్థమును కలిగి ఉంటాయి.

**ఉదాహరణ :**

| | | | |
|---|---|---|---|
| 1. | sketch + pen | = | sketchpen (రంగువేసే పెన్ను) |
| 2. | pick + pocket | = | pickpocket (జేబుదొంగ) |
| 3. | break + fast | = | breakfast (ఉదయకాల భోజనం) |
| 4. | cut + throat | = | cutthroat (నీతిలేని) |
| 5. | leave + letter | = | leave letter (సెలవుచీటి) |
| 6. | kick + boxing | = | kickboxing (కిక్‌బాక్సింగ్) |
| 7. | pen + drive | = | pendrive (పెన్‌డ్రైవ్) |
| 8. | sun + set | = | sunset (సూర్యాస్తమయం) |

**వివరణ :** ఇచట ఇవ్వబడిన ఉదాహరణలను పరిశీలిస్తే ప్రతీదానిలోనూ ఒక verb మరియు ఒక noun ఉండడం గమనించగలము. ఈ విధంగా compound words ఏర్పడును. ఈ compound words ను ఏర్పరచడానికి ఉపయోగించినట్టి verb మరియు noun లు simple words అగును. ఈ compound words అర్థాన్ని మరియు ఉచ్చారణని కలిగి ఉంటాయి.

***3. Derivative words :*** Simple words ను కొంచెం మార్చడం వలన లేదా వాటికి కొన్ని అక్షరాలను కలపడం వలన ఏర్పడిన పదాలను 'Derivative words' అని అంటారు. వీటికి ఒక నిర్దిష్ట అర్థం మరియు పలికే విధానం ఉండును.

**ఉదాహరణ :**

| | | | |
|---|---|---|---|
| 1. | sing (పాడడం) | = | song (పాట) (Vowel మార్పాము) |
| 2. | brother (సోదరుడు) + hood | = | brotherhood (సోదరభావం) |
| 3. | child (శిశువు) + hood | = | childhood (పసితనం) |

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Effective+English+Grammar**

* * *